ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలి

కాచిగూడ: రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా వివిధ ప్రభుత్వ శాఖల్లో నియామకాలను పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ అన్నారు. ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పరిపాలన సక్రమంగా జరగాలంటే అన్ని ప్రభుత్వ విభాగాల్లో బాధ్యులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు మంగళవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మాదగోని సత్యంకు ఆయన నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర స్రవంతి, మల్లం వెంకటేశం, జి.ప్రియరెడ్డి, బత్తుల మహేష్ గౌడ్, యాదగిరి ముదిరాజ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమానికి దిక్సూచి శ్రీకాంతాచారి


నివాళులర్పిస్తున్న తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి

కవాడిగూడ: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమానికి విద్యార్థి నాయకుడు శ్రీకాంతాచారి దిక్సూచిగా నిలిచారని రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యూనల్ మాజీ సభ్యుడు పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతిని న్యాయవాదుల దినోత్సవం జరుపుకుంటామని ఆయన తెలిపారు.

ప్రజల అండతోనే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను

ముషీరాబాద్: ప్రజల అండదండలతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి ఏడాదైన సందర్భంగా ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకులను ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తూ నగరంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నానని అన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతుతో గెలిచి వారి విశ్వాసాన్ని వమ్ము చేయకుండా నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, సయ్యద్ అహ్మద్ భక్తియార్, దీన్‌దయాల్‌రెడ్డి, శివముదిరాజ్, టెంట్‌హౌస్ శ్రీనివాస్, బల్లా ప్రశాంత్, రవి యాదవ్, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పును అమలు చేయాలి

కవాడిగూడ: మాదిగ, మాదిగ ఉపకులాల జీవన స్థితిగతులపై సమగ్ర అధ్యాయనం చేసి వారి అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేయాలని టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటిక రాజు మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోర వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, మాదిగ మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలడుగు మేరీ మాదిగ మంగళవారం కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా మాలలు ఎస్సీ వర్గీకరణను స్వాగతించి సుప్రీం కోర్టు తీర్పును గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ మాదిగ, చిన్నా, శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు.

దైనంపల్లి మల్లికార్జున్‌కు ఉత్తమ సేవ అవార్డు


మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దైనంపల్లి మల్లికార్జున్, తుడుం రాజేందర్

చిక్కడపల్లి: తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా 14 ఏళ్లుగా ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా వికలాంగుల హక్కుల కోసం పనిచేస్తున్న దైనంపల్లి మల్లికార్జున్‌కు ఉత్తమ సేవ అవార్డును అందజేశారు. తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సామాజిక సేవ కేటగిరిలో మహిళ , శిశు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, వికలాంగుల సాధికారిత శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, స్టేట్ కమిషనర్ బి.శైలజ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ ఇండియా జాతీయ అధ్యక్షుడు రాజేందర్ తుడుం, మహ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నాం

అంబర్‌పేట: కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల అభ్యున్నతికి కృషి చేసిందని కాంగ్రెస్ ఖైరాతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం బాగ్అంబర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఉద్యోగ నియామకాలు, గ్యాస్‌సబ్సిడీ వంటి అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ప్రజాపాలన చేస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీమంత్‌గిరి, నరేష్ కుమార్‌గౌడ్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఖైరాతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న యువ మోర్చా, బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాపాలనకు వ్యతిరేక వ్యతిరేకంగా బీజేవైఎం బైక్ ర్యాలీ

కవాడిగూడ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఏడాది గడిచినా వాటిని అమలు చేయడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, ముషీరాబాద్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ రమేష్‌రాం ఆరోపించారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన చార్జిషీట్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో యువ మోర్చా నగర అధ్యక్షుడు ఎం.శివాజీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కవాడిగూడ డివిజన్ ఏవీ కళాశాల భగత్‌సింగ్ విగ్రహం వద్ద ప్రారంభమైన బైక్‌ర్యాలీలో కార్పొరేటర్లు జి.రచనశ్రీ, రవిచారి, మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, రాష్ట్ర నేతలు బండారి విజయలక్ష్మి, భరత్‌గౌడ్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ప్రధాన చౌరస్తాలు వీధులు తిరుగుతూ అశోక్‌నగర్ చమాన్ వద్ద ఉన్న భగత్‌సింగ్ విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. వెంకటేష్, పరిమళ్‌కుమార్, మహేందర్‌బాబు, పరుశురాం, సాయిచంద్, బద్రినారాయణ, రవి, అరుణ్ కుమార్, నరేష్, గడ్డం నవీన్, నందు, రఘునాథ్, మహేష్, రాంరెడ్డి, ప్రభాకర్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.


బర్కత్‌పురలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేస్తున్న డాక్టర్ ఎన్.గౌతంరావు, తదితరులు

కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. దోపిడీ పాలన

కాచిగూడ: తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుంటే దానికి ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రెస్‌కు ప్రజలు అధికారాన్ని అప్పగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ మాదిరిగానే ప్రజా వ్యతిరేక పాలనను చేస్తోందని దుయ్యబట్టారు. మంగళవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ చార్జిషీట్‌ను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాదిలోనే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటోందని విమర్శించారు. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో ఘోరంగా విఫలమైందని గౌతంరావు ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సి.కృష్ణయాదవ్, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై.అమృత, ఆనంద్ గౌడ్, డాక్టర్ సమత, ఎ.సూర్యప్రకాష్ సింగ్, పుట్ట పాండురంగయ్య, అజయ్, సి.నందకిషోర్, శ్యామ్‌రాజ్, సి.వినోద్ యాదవ్, యశ్వంత్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి



రాంనగర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

ముషీరాబాద్: విద్యార్థుల చావులకు కారణమవుతున్న నారాయణ, శ్రీచైతన్య తదితర కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మంద నవీన్ అధ్యక్షుతన రాంనగర్ చౌరస్తా వద్ద సోమవారం తనుష్ మృతికి కారణమైన నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ... మేడ్చల్ జిల్లాలో అన్నోజిగూడ గ్రామంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న తనుష్ అనుమానాస్పద రీతిలో మృతి చెందాడన్నారు. తనుష్ మృతిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల చావులకు నిలయాలుగా ఉన్న నారాయణ విద్యాసంస్థల్లో అనేక మంది విద్యార్థులు చనిపోతున్నారన్నారు.

◆ నేటి ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలలో పర్యవేక్షణ జరపకపోవడంతో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. ర్యాంకుల వేటలో విద్యార్థులను ఉదయం 5 నుంచి రాత్రి 9 వరకు నిర్బంధించి అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ టార్చర్ చేస్తున్నప్పటికీ ఇంటర్ బోర్డు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల మరణాలపైన హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యశ్వంత్, ఝాన్సీ, రమేష్, శ్రీను, సందీప్, రామకృష్ణ, గౌతం, వెంకటేష్ తదితరులున్నారు.

నేడు గోపాల్‌రావు సంస్మరణ సభ



కాచిగూడ: హిందూ శ్మశానవాటిక ప్రభంధక సమితి అధ్యక్షుడు స్వర్గీయ ఎస్.గోపాల్‌రావు సంస్మరణ సభను ఈనెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రభంధక సమితి ప్రతినిధులు, శ్మశానవాటిక ట్రస్ట్ బోర్డు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని హరాస్‌పెంట శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలోని మొదటి అంతస్తులోని హాల్‌లో ఉంటుందని పేర్కొన్నారు. ఎస్.గోపాల్‌రావు నింబోలిఅడ్డ కార్పొరేటర్‌గా, ఎంసీహెచ్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా, 1969 తెలంగాణ ఉద్యమ విద్యార్థి జేఏసీ కన్వీనర్‌గా, హిందూ శ్మశానవాటిక ప్రభందక సమితి అధ్యక్షుడిగా, తెలంగాణ ఆరెకటిక (సూర్యవంశీ) సంఘం అధ్యక్షుడిగా, కాచిగూడ కబేలా గౌరవ అధ్యక్షుడిగా సేవలందించారు. హిందూ శ్మశాన వాటిక అధ్యక్షుడిగా 38 సంవత్సరాలు సేవలందించి స్థానిక ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. గోపాల్‌రావు అభిమానులు, బంధు మిత్రులు ఆయన సంస్మరణ సభలో పాల్గొనాలని వారు కోరారు.

కలుషిత నీటి సరఫరాను అరికట్టాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లిలోని పలు ప్రాంతాలలో కలుషిత నీటి సరఫరాను అరికట్టేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కె. రవిచారి కోరారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సోప్ ఫ్యాక్టరీ వద్ద నిత్యం కలుషిత నీరు సరఫరా అవుతోందని ఆయన ఫిర్యాదు అందుకున్నారు. ఈ మేరకు కార్పొరేటర్ రవిచారి బస్తీలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. దీనిని నియంత్రించేందుకు కొత్త పైప్‌లైన్ వేస్తున్నామని స్థానికులు తెలిపారు. కలుషిత నీటి సరఫరా సమస్య పునరావృతం కాకుండా అధికారులు పకడ్బందీగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె. ఉపేందర్, ఎన్. శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


బాగ్‌లింగంపల్లిలో పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవిచారి

సందడిగా వనభోజనాలు

కాచిగూడ: ఆర్టీసీ కాచిగూడ డిపో మేనేజర్ టి.రఘు ఆధ్వర్యంలో మంగళవారం డిపో ప్రాంగణంలో వనభోజనాల కార్యక్రమాన్ని అట్టహసంగా నిర్వహించారు. డిపో కార్మికులు, సిబ్బంది, అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్టీసీ హైదరాబాద్ ఆర్ఎం సుచరిత పాల్గొని మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు సమష్టి కృషితో పనిచేస్తూ సంస్థను లాభాలబాటలో పయనించే విధంగా చూడాలని సూచించారు. ప్రయాణికులకు ఉత్తమమైన సేవలను అందించేందుకు సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది సహకారంతోనే ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం పూర్తిస్థాయిలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు.

అక్రమంగా పార్కు చేసిన చెత్త రిక్షాలను తొలగించాలి

ముషీరాబాద్: బాపూజీనగర్ ప్రధాన రోడ్డు నల్లపోచమ్మ దేవాలయం వద్ద రోడ్డుకు ఇరువైపులా చెత్తను సేకరించే వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేయడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని నియోజకవర్గం బీజేపీ జాయింట్ కన్వీనర్ నవీన్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం వాహనాల అక్రమ పార్కింగ్‌ను పరిశీలించి జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చెత్త రిక్షాలను పార్కింగ్ చేయడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. వాహనాలు అడ్డంగా ఉండటంతో రోడ్డుపైనే చెత్త వేస్తున్నారన్నారు. సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్, ట్రాఫిక్ పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.



ఛట్ గొప్పతనం ప్రజలకు తెలియజేయడం హర్షణీయం


ఛట్‌పూజ ఇన్‌చార్జులను సన్మానిస్తున్న జనసేవా సంఘ్ స్టీరింగ్ కమిటీ సభ్యులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: నగరంతో పాటు శివారు ప్రాంతాల్లోని సుమారు 30ఘాట్‌లలో నిర్వహించిన ఛట్‌పూజ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ఛట్‌పూజ ఇన్‌చార్జులతో పాటు కార్యకర్తలను జనసేవా సంఘ్ స్టీరింగ్ కమిటీ మంగళవారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా జన్‌సేవా సంఘ్ అధ్యక్షుడు ఆర్.సింగ్ మాట్లాడుతూ... సంస్థ ప్రేరణతో ఛట్‌పూజను సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఛట్ మహా పండుగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గోవింద్ తివారీ, ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే, కోశాధికారి బినిత్‌సింగ్, స్టీరింగ్ కమిటీ కన్వీనర్ మదన్‌లాల్ రావాల్, వీడి చౌబే, రాదేశ్యామ్ రాయ్ యాదవ్, ఎండీ మున్వర్, ఎస్‌పీ సింగ్, సంజయ్‌కుమార్ భగత్, దినేష్‌చందన్, నరేందర్ ప్రసాద్, రాజేష్‌యాదవ్, సుభోద్‌కుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తాం

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ ముఖ్వాన హామీ

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకానంద నగర్ బాధితులకు న్యాయం చేయాలని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ సంయుక్త కన్వీనర్ వినయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ ముఖ్వాన, కమిటీ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌ను కలసి బస్తీవాసులు ఆనంద్‌రావు, ఎంబీ కృష్ణతో కలసి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ బాధితుల పక్షాన నిలిచి పేద దళిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు. కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.



రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టండి

అంబర్‌పేట: అంబర్‌పేటలో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్‌కు ప్రత్యామ్నాయంగా ఉన్న రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో తలెత్తున్న ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని బీఆర్ఎస్ నేతలు ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా మంగళవారం బాగ్అంబర్‌పేట డివిజన్ రెడ్‌బిల్డింగ్ చౌరస్తా, అయ్యప్ప ఆలయం, వినాయక్‌నగర్ ప్రాంతాల్లో తలెత్తున్న ట్రాఫిక్ సమస్యను స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి అంబర్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబు పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న అక్రమ పార్కింగ్, కురగాయాల మార్కెట్, ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ట్రాఫిక్ సిబ్బందిని అదనంగా విధులు నిర్వహించేలా చర్యలు చేపడుతానన్నారు. ట్రాఫిక్ పోలీసుల వెంట బీఆర్ఎస్ నేతలు బీ.వెంకట్‌రెడ్డి, మీరియాల రవీందర్ తదితరులు ఉన్నారు.


రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యను పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబు

యుగళ గీతాలతో ఇందు నయన రికార్డు

చిక్కడపల్లి: విఖ్యాత గాయకుడు ఘంటసాల 102వ జయంతి పురస్కరించుకొని మంగళవారం గాయని ఇందు నయన 102 యుగళ గీతాలు పాడి రికార్డు నమోదు చేశారు. ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధి బింగి నరేందర్‌గౌడ్ ఆమెకు ధ్రువ పత్రం అందజేశారు.

రైలు ఢీకొని కూలీ మృతి

కాచిగూడ: రైలుఢీకొని ఓ కూలీ మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... కాటేదాన్ ప్రాంతానికి చెందిన అరవింద్ కామ్లే (39) కూలిపని చేస్తుంటాడు. శివరాంపల్లి-ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐఎన్‌టీయూసీ జెండా ఎగురవేయాలి


జలమండలి ఎన్నికల యూనియన్ ప్రచార కరపత్రాలను విడుదల చేస్తున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డా. సంజీవరెడ్డి

కాచిగూడ: జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికుల హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడే ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డిని గెలిపించాలని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. జలమండలి ఎన్నికల సందర్భంగా నారాయణగూడ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మంగళవారం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజీ యూనియన్ ఎన్నికల ప్రచార కరపత్రాలను ఆయన విడుదల చేశారు. జలమండలి కార్మికులు తమ ఓటును కార్మిక పక్షపాతి రాజిరెడ్డికి వేసి ఐఎన్‌టీయూసీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్,యూనియన్ ప్రధానకార్యదర్శి సిహెచ్ సురేష్ బాబు, బి.భూమయ్య, కె.రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకెళ్లాలి

ముషీరాబాద్: దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు వెళ్లినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అడిక్‌మెట్ డివిజన్‌లోని లలితానగర్ కమ్యూనిటీహాల్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్స్, ఊత కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై దివ్యాంగులను శాలువాలతో సన్మానించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ మొయినుద్దీన్, డీపీఓ సుధాకర్, వీపీఓ శకుంతల, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు బల్ల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి కడప సురేందర్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, అస్లాం, అబ్బుభాయ్, మోసిన్, టైలర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలి: ఎమ్మెల్యే కాలేరు

అంబర్‌పేట: సమాజంలో దివ్యాంగులకు ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరముందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో దివ్యాంగులకు వీల్‌చైర్లు, ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, పద్మావెంకట్‌రెడ్డి, కన్నె ఉమారమేష్‌యాదవ్, అమృత హాజరై దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దివ్యాంగులకు తన వంతుగా చేయుతను ఇస్తానన్నారు. వారికి ఏ సమస్య వచ్చినా ప్రత్యే చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ మారుతి దివాకర్, ప్రాజెక్ట్ అధికారిణి రజిత, ఇతర అధికారులు, సిబ్బంది, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


దివ్యాంగులకు వీల్ చైర్స్,ఊత కర్రలు అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు